www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 25 జులై 2024

ఎంపిడిఒ మృతి బాధాకరం

సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం

ప్రజాశక్తి - భీమవరం

నరసాపురం ఎంపిడిఒ వెంకటరమణ మృతి బాధాకరమని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎంపిడిఒ వెంకటరమణ ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపించాలని పేర్కొన్నారు. ఆయన మృతికి కారణమైన వారిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎంపిడిఒ కుటుంబ సభ్యులకు, సహచర ఉద్యోగులకు సిపిఎం సానుభూతి తెలియజేస్తోందని తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని కోరారు. ఉద్యోగుల ఆందోళనకు సిపిఎం సంఘీభావం తెలియజేస్తోందని తెలిపారు.

జల దిగ్బంధంలోనే.. లంక గ్రామాలు..

- తగ్గని గోదావరి వరద ఉధృతి
- ఇళ్ల చుట్టూ నీరు
- ఆందోళనలో లంకగ్రామాల ప్రజలు
- ముంపులోనే పుష్కర ఘాట్లు

పెదమల్లం మాచేనమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వరద నీరు

ప్రజాశక్తి - ఆచంట

ఎగువ నుంచి వస్తున్న వరద నీటితో గోదావరి ఉధృతి మరింత పెరగడంతో లంకగ్రామాలు జలదిగ్బంధంలో కొనసాగుతున్నాయి. భద్రాచలం వద్ద నీటిమట్టం నిలకడగా ఉండటంతో ధవళేశ్వరంలో నీటి విడుదల సుమారు 17 లక్షల క్యూసెక్కులకు చేరడంతో వరద ఉధృతి మరింత పెరిగింది. దీంతో అయోధ్యలంక, పుచ్చలంక, భీమలాపురం, శివారు కాపులపాలెంలో లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారాయి. అయోధ్యలంక శివారు మర్రిమూల నుంచి పంచాయతీ కార్యాలయానికి వెళ్లే రహదారిపై సుమారు మూడు అడుగుల నీరు చేరింది. కొబ్బరి తోటలను ఆనుకొని పల్లపు ప్రాంతాల్లో ఉన్న ఇళ్లను సైతం వరద నీరు చుట్టుముట్టింది. ప్రధాన వీధిలోకి నీరు చేరుతోంది. పుచ్చలంకలో గోదావరి నదిని ఆనుకొని ఉన్న ఇళ్ల చుట్టూ వరద నీరు చేరింది. దీంతో వృద్ధులు, చిన్నపిల్లలు బయటికొచ్చే పరిస్థితి లేకుండా పోయింది. గ్రామాల్లోకి నీరు చేరడంతో రెవెన్యూ అధికారులు అప్రమత్తమయ్యారు. స్పెషలాఫీసర్ పిచ్చయ్య, తహశీల్దార్ ఐపి శెట్టి, ఎంపిడిఒ నరసింహ ప్రసాద్, ఎస్ఐ రాజకుమార్ వరద పరిస్థితిని సమీక్షిస్తూ ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. లంక గ్రామాల్లో రెండు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండలంలో పనిచేస్తున్న మొత్తం విఆర్ఒలను లంక గ్రామాల్లో నియమించి ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు స్పెషలాఫీసర్ పిచ్చయ్య తెలిపారు. వరద ఉధృతి క్రమేపీ పెరగడంతో గోదావరి ఆనుకుని ఉన్న భీమలాపురం శివారు గ్రామాల్లోకి వరద నీరు ప్రవాహం మరింత పెరిగింది. ఇళ్లను చుట్టుముట్టి ప్రధాన వీధుల్లోకి నీరు చేరుతోంది. ప్రధాన రహదారిపై వేగంగా నీరు ప్రవహించడంతో వాహన దారులు, బాటసారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లంక గ్రామాల్లో వల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నారు. పెదమల్లం, కోడేరు, కరుగోరుమిల్లి, భీమలాపురం గ్రామాల్లో కూడా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు. కొబ్బరి తోటలోకి సైతం మీరు చేరడంతో పొలాల్లో నీటిమట్టం సుమారు 6 అడుగులకు చేరింది.

నరసాపురం : నీటమునిగిన శ్మశానవాటిక

ముంపులోనే పుష్కర్ ఘాట్లు..

తీరం వెంబడి ఉన్న కోడేరు, పెద్దమల్లం, కరుగోరుమిల్లి, భీమలాపురం పుష్కర ఘాట్లు వరద నీటిలోనే మునిగి ఉన్నాయి. పెదమల్లంలోని పర్యాటక కేంద్రం, మాచేనమ్మ ఆలయ ప్రాంగణంలోకి ప్రవేశించిన వరద నీరు ఆలయ ప్రధాన గోడలను సైతం తాకింది. మరో అడుగు నీటిమట్టం పెరిగితే ఆలయం లోపలికి నీరు చేరుతుందని అధికారులు అంచనా వేశారు. మరో పక్క లంక భూముల్లోకి పూర్తిగా నీరు చేరడంతో పశువులకు పశుగ్రాస కొరత ఏర్పడింది.

యలమంచిలి : ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వస్తున్న నీటి ప్రవాహంతో బుధవారం గోదావరి వరద మరింత అధికమవ్వడంతో మండలంలోని కనకాయలంక, పెద్దలంక, బాడవ, దొడ్డిపట్ల పల్లిపాలెం, లక్ష్మీపాలెం, అబ్బిరాజుపాలెం, యలమంచిలి లంక, గంగడుపాలెం తదితర గ్రామాలను గోదావరి వరద చుట్టుముట్టింది. భద్రాచలం వద్ద నీటిమట్టం తగ్గితే ఇక్కడ అదే స్థాయిలో వరద పెరుగుతున్న నేపథ్యంలో లంక గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ప్రధానంగా కనకాయ లంక కాజ్‌వేపై 12 అడుగుల మేర వరద నీరు చేయడంతో కన కాయలంక గ్రామంలోకి నీరు చేరింది. దీంతో స్థానికులు ఇళ్ల నుంచి బయటకు రావడానికి వీలు లేకుండా పోయింది. దీంతో అధికారులు ఆ గ్రామస్తులు ప్రయాణించడానికి పడవలను ఏర్పాటు చేశారు. గోదావరి వరద బుధవారం మరింత పెరగడంతో తహశీల్దార్ సిహెచ్ విజయశ్రీ కనకాయలంక, పెదలంక తదితర గ్రామాల్లో పర్యటించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

నరసాపురం : కొద్ది రోజులుగా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు నరసాపురం గోదావరిలో నీటిమట్టం రోజురోజుకూ పెరుగుతోంది. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద 14 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల చేయడంతో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో పట్టణ శివారు పొన్నపల్లి శ్మశానవాటిక పూర్తిగా మునిగిపోయింది. నరసాపురంలోని స్నాన ఘట్టాలు అమరేశ్వర ఘాట్, పంటి రేవు, బాపు ఘాట్, కొండలమ్మ రేవు, వలంధర రేవు, రాజులలంక రేవు పూర్తిగా నీటి మునిగాయి. ఇప్పటికే మాధవాయిపాలెం ఫెర్రీ రాకపోకలను ఇప్పటికే అధికారులు నిలిపివేశారు.

ఎగిసిపడుతున్న చినకాపవరం డ్రెయిన్

ఆకివీడు : వానలు తగ్గాయి అయితే ఆకివీడుకు మాత్రం వరద భయం మొదలైంది. ఒకపక్క వెంకయ్య కాలువ గట్లు దాటి పొంగి ప్రవహిస్తోంది. మరోపక్క వెంకయ్య కాలువ పాయలు పాతవయ్యారు. దీంతో చిన్న కాపవరం డ్రెయిన్లు సైతం భారీ స్థాయిలో ఎగిసిపడుతున్నాయి. పరిమళలాకుల నుండి చినకాపవరం వరకూ వెంకయ్య కాలువ, చినకాపవరానికి ఆవల ఒక పాయ చినకాపవరం కాలువ పేరుతో విడిపోయింది. అక్కడి నుండి ముందుకు వచ్చి గుమ్ములూరు సరిహద్దులో ఫ్లడ్ వైర్ వద్ద మరో మూడు పాయలుగా విడిపోయింది. వాటిలో ఒకటి చిన్నకాపవరం డ్రెయిన్. ఈ కాలువ చిన్న కాపవరం వద్ద ఏర్పడింది. అక్కడినుండి గుమ్ములూరు, అప్పారావుపేట, కోళ్ల పర్రు, సమతా నగర్ మీదుగా ఆకివీడు చేరి అక్కడి నుండి కొల్లేరు సముద్రం పాయ ఉప్పుటేరులో కలుస్తోంది. చిన్నకాపవరం నుండి ఉప్పుటేరు వరకు ఉన్న సుమారు 9 కిలోమీటర్లు కాలువ పొడవునా 2000 ఎకరాలకు పైబడి పంట భూములు ఇటీవల ఏర్పడిన చేపల చెరువులు ఉన్నాయి. ఈ కాలువ పొంగితే తక్షణం దిగువ పంట పొలాలు మొత్తం మునిగిపోవడంతో పాటు ఆకివీడు పల్లపు ప్రాంతాల మొత్తం మునిగిపోతాయి. ఈ కాలువ పొంగితే కనీసం మూడు ఊళ్లు మునిగిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

భీమవరంలో నిరసన తెలుపుతున్న సిపిఎం నేతలు

తణుకులో..

కార్పొరేట్లకు వరాలు.. ప్రజలపై భారాలా

కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యాన నిరసనలు

ప్రజాశక్తి - భీమవరం

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ బడా కార్పొరేట్లకు వరాలు, పేద ప్రజలకు భారాలుగా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం విమర్శించారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించి ప్రకాశం సెంటర్లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ ఈ బడ్జెట్ రాష్ట్ర ప్రజలకు నిరాశే మిగిల్చిందన్నారు. మాటలే ఘనం, చేతలు శూన్యంగా ఉన్న బడ్జెట్‌ను ప్రజలంతా నిరసించాలన్నారు. కేంద్రంలో బిజెపి పభుత్వం టిడిపి, జనసేన సపోర్ట్‌తో అధికారాన్ని పొందిందని, ఆంధ్ర రాష్ట్రానికి మేలు జరుగుతుందని రాష్ట్ర ప్రజలంతా ఎదురుచూశారని తెలిపారు. అయితే రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. రాజధాని నిర్మాణానికి సహాయంగా కాకుండా రూ.15 వేల కోట్లు అప్పుగా సర్దుబాటు చేస్తామని ప్రకటించడమంటే ఇంతకన్నా ద్రోహం మరొకటి లేదన్నారు. ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టుకు నిధులు, నిర్వాసితుల సమస్య, కడప స్టీల్‌ప్లాంట్, విశాఖ రైల్వేజోన్ ఊసేలేదన్నారు. మూతబడిన పరిశ్రమలు తెరిపించే ప్రస్తావన, ఉపాధి కల్పన చర్యలు లేవన్నారు. ఈ బడ్జెట్‌ను పున:సమీక్షించాలని బలరాం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు బి.వాసుదేవరావు, జిల్లా కమిటీ సభ్యులు కె.రాజా రామ్మోహన్‌రాయ్, ఎం.వైకుంఠరావు, ఎం.ఆంజనేయులు, జి.రఫాయేలు, కె.సత్యనారాయణ, కలిదిండి గోపాలరాజు, కె.కృష్ణ, ఆదినారాయణ, కోదండం పాల్గొన్నారు.

ఆకివీడు : కార్పొరేట్లకు మద్దతుగా పేదలపై భారం వేస్తున్న కేంద్ర బడ్జెట్‌ను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని సిపిఎం మండల కార్యదర్శి కె.తవిటినాయుడు పిలుపునిచ్చారు. స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తవిటి నాయుడు మాట్లాడారు. కార్యక్రమంలో పెంకి అప్పారావు, సందక సూరిబాబు, బివి.వర్మ, మణిపూరి సత్యనారాయణ, ఉత్తరావల్లి రమణ, పంపన రమణ, సూరిబాబు, డోలా సూరి పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఆందోళనకు సిపిఐ (ఎం) కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య భవనం నుండి పోలీసు ఐ ల్యాండ్ వరకూ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు, పట్టణ నాయకులు కరెడ్ల రామకృష్ణ, సిఐటియు జిల్లా నాయకులు సిరపరపు రంగారావు మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు గురించి గొప్ప ప్రస్తావనలు చేసినా, నిధులు కేటాయింపు మీద గాని, నిర్వాసితులకు పునరావాసం మీద గానీ ఒక్క మాట మాట్లాడలేదని తెలిపారు.

కార్యక్రమంలో జవ్వాది శ్రీను, మేడ్రెడ్డి రమణ, నరమాల కృష్ణ, శిద్ధిరెడ్డి శేషుబాబు, చిటికిన రాము, కె.కొండలరావు, యడవల్లి వెంకట దుర్గారావు, జవ్వాది శివ, వర్రి అప్పారావు పాల్గొన్నారు.

తణుకు : బడ్జెట్‌లో ప్రత్యేక హోదా, విభజన హామీలు వంటివి లేకపోవడం అన్యాయమని సిపిఎం జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ విమర్శించారు. స్థానిక వెంకటేశ్వర సెంటర్ వద్ద నిరసన తెలిపారు. అనంతరం కేంద్ర బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడారు. బడ్జెట్‌లో ఎపికి జరిగిన అన్యాయంపై సిపిఎం పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గార రంగారావు, కామన మునిస్వామి, గుబ్బల గోపి, పి.దక్షిణామూర్తి, పిఎల్.నర్సింహారావు, భాస్కరరావు, దానయ్య, రాము, టి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉండి : కేంద్ర ప్రభుత్వం నిధుల కేటాయింపులో రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్ విమర్శించారు. బుధవారం ఉండి మెయిన్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌కు వ్యతిరేకంగా సిపిఎం మండల కార్యదర్శి ధనకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాటలు ఫుల్ నిధులు నిల్ పేరుతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రెండు పర్యాయాలు కేంద్రంలో బిజెపి ఒంటరిగానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని, దాంతో ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అవలంబించిందని తెలిపారు. ఇప్పటికైనా టిడిపి, జనసేన కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రత్యేక హోదా విభజన హామీ అంశాలు బడ్జెట్లో నిధులు కేటాయించేలా సవరణ చేయించాల్సిన బాధ్యత ఉందని లేకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొట్టాడ వెంకటేశ్వరరావు, రామకూరి వెంకటరత్నం, కింతాడ రమేష్, వీరవల్లి శ్రీనివాస్, మోపిదేవి రాము, నక్కా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గణపవరం : కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ కేశవరం సెంటర్లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బడ్జెట్ భూతం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయం కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎన్.రామకృష్ణ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు రూ.రెండు లక్షల కోట్ల కేటాయించాలన్నారు. ఇప్పటికైనా గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు కీలకంగా ఉన్న ఉపాధి హామీ చట్టానికి నిధులు కేటాయించకపోతే కూలీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. అనంతరం బడ్జెట్ భూతం దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఎం.వెంకటేశ్వరరావు, పీతల శామ్యూల్ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెంలో..

ఉండిలో..

విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు

జిల్లా కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

గోదావరి పరివాహక ప్రాంత మండలాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వరద ప్రత్యేక అధికారి, ఇపిడిసిఎల్ విశాఖపట్నం జనరల్ మేనేజర్, ఇపిడిసిఎల్ భీమవరం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌తో సమావేశమై గోదావరి వరద, విద్యుత్ చర్యలపై సమీక్షించారు. గోదావరికి వరద పోటు కారణంగా పరివాహక ప్రాంత గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అవసరమైన మెటీరియల్, సిబ్బందిని సిద్ధంగా ఉంచుకోవాలని ఇపిడిసిఎల్ జనరల్ మేనేజర్‌కు సూచించారు. అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, ప్రస్తుతం వరద ప్రవాహం తగ్గుముఖం పడుతోందని, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. గోదావరి ప్రవాహం పెరిగి అవసరమైతే పగటి పూట విద్యుత్ సరఫరా నిలుపుదల చేసి, రాత్రిపూట మాత్రమే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఇపిడిసిఎల్ విశాఖపట్నం జనరల్ మేనేజర్ పిఎస్ఎస్‌వి.రామ్మూర్తి, ఇపిడిసిఎల్ భీమవరం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పీర్ అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నాగరాణి

ఉద్యోగావకాశాలకు ప్రణాళిక సిద్ధం చేయాలి

జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ నాగరాణి జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారిని ఆదేశించారు. జిల్లాలోని యువతకు ఉద్యోగ కల్పనపై స్కిల్ డెవలప్మెంట్ అధికారితో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు మెరుగైన ఉద్యోగాలు కల్పించేదిశగా ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. రానున్న 15 రోజుల్లో జాబ్ మేళాను నిర్వహించి నియామకాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా నైపుణ్య అభివద్ధి అధికారి ఎ.కృష్ణారెడ్డి, నేషనల్ కెరీర్ సర్వీసెస్ ఎంప్లాయ్‌మెంట్ యూత్ ప్రొఫెషనల్ ఎం.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వరద బాధితులకు సిపిఎం పరామర్శ

ప్రజాశక్తి - పాలకోడేరు

భారీ వర్షాలు, వరదల వల్ల ఉపాధి కోల్పోయిన యానాదులను తక్షణం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్ డిమాండ్ చేశారు. మోగల్లు పంచాయతీ పరిధిలోని గుత్తివారిపాలెం సమీపంలోని యానాదుల కాలనీలో సిపిఎం ప్రతినిధి బృందం బుధవారం పర్యటించింది. ఈ సందర్భంగా కాలనీవాసులు వారు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను బృందం దృష్టికి తీసుకొచ్చారు. ఏటా వర్షాలు, వరదల వల్ల తమ ఇంటి పరిసరాలతో పాటు గృహాలు కూడా జలదిగ్బంధంలో చిక్కుకుంటున్నాయని చెప్పారు. వరదల వల్ల పనుల్లేవని దీంతో పూట గడవడానికి ఇబ్బందికరంగా మారిందని వాపోయారు. అనంతరం గోపాలన్ మాట్లాడుతూ సుమారు 25 కుటుంబాలకు చెందిన యానాదులు దుర్భర స్థితిలో జీవనం సాగిస్తున్నారన్నారు. ముఖ్యంగా కాలనీలో డ్రెయినేజీలు లేవని ఎక్కడ నీరు అక్కడే నిలిచిపోయిందని తెలిపారు. దీంతో ఈ ప్రాంతవాసులు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో వైద్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అధికార యంత్రాంగం ఈ కాలనీపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రతినిధి బృందంలో సిపిఎం మండల కార్యదర్శి అశ్రియ, నాయకులు పాల వెంకటస్వామి ఉన్నారు.

కాలనీ వాసులతో మాట్లాడుతున్న గోపాలన్

జగనన్న కాలనీలో సౌకర్యాలు కల్పించాలని నిరసన

భీమవరం టౌన్: జగనన్న కాలనీలో రోడ్లు డ్రెయినేజీలతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం మండల కన్వీనర్ ఇంజేటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం వెంపలో జగనన్న కాలనీలో సిపిఎం బందం పర్యటించి నిరసన తెలిపింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వం ఇచ్చిన కాలనీలో, జగనన్న కాలనీలో రోడ్లు, డ్రెయినేజీలు, మౌలిక వసతులు కల్పించాలని అనేకసార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించుకున్నామని, పరిష్కరిస్తామని చెప్పారు తప్ప నేటికీ అమలు కాలేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుని సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం శాఖా సభ్యులు తోటి శుభకరరావు, తొత్తరపూడి మేరీ, సిర్ర వీరబాబు, ఇ.సత్యవతి, ఈదా భూషణం, ఇంజేటి సామ్యూల్ ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలని వినతి

ప్రజాశక్తి - పెంటపాడు

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. బుధవారం పెంటపాడు గ్రామ సచివాలయం వద్ద ఆయా సంఘాల నేతలు విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ ఝాన్సీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు చిర్ల పుల్లారెడ్డి, కరక వెంకట్రావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, నాయకులు బంకురు నాగేశ్వరరావు మాట్లాడారు. వారం రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షాలకు పంట పొలాలు ముంపునకు గురయ్యాయని తెలిపారు. ముంపునకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని, మురుగు కాలువలు, పంట బోదెలు ఆధునికీకరణ చేయని కారణంగా వారు నష్టపోయారని తెలిపారు. పోసిన ఆకుమడులు దెబ్బతిన్నాయని తెలిపారు. ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు. ఈ పరిస్థితుల్లో రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సబ్సిడీపై అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెనగంటి దుర్గ, యండ్రపు కృష్ణ, కొవ్వూరి రామ్‌రెడ్డి, కొయ్యని శ్రీను, కర్రీ విజయ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న నేతలు

గుర్తింపు కార్డులివ్వాలని కౌలు రైతుల ఆందోళన

ప్రజాశక్తి - గణపవరం

కౌలు రైతులు, రైతులకు ధాన్యం బకాయిలు వెంటనే చెల్లించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులివ్వాలని కోరుతూ కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన బుధవారం కేశవరం సచివాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కౌలురైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పెచ్చెట్టి నరసింహమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నరాలశెట్టి రామకృష్ణ మాట్లాడారు. ప్రభుత్వం దాళ్వా ధాన్యం సొమ్ము నేటికీ ప్రభుత్వం ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఉపాధి కూలీలకు సూమారు ఆరు నుండి ఎనిమిది వారాల బకాయిలు ఇవ్వకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే కౌలురైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పీతల శ్యామ్యూల్, తోట మహాలక్ష్మి, దుర్గారావు, మామిడిశెట్టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న కౌలు, వ్యవసాయ కార్మిక సంఘం నేతలు

మమ్మల్ని ఆకివీడు వాసులుగా గుర్తించండి

తాళ్లకోడు కాలనీవాసుల నిరసన

ప్రజాశక్తి - ఆకివీడు

తాళ్లకోడు కాలనీని ఆకివీడు నగర పంచాయతీకి అనుసంధానం చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు ఇవ్వాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ బివి.వర్మ డిమాండ్ చేశారు. తాళ్లకోడులో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ బుధవారం పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాలనీవాసులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం కన్వీనర్ వర్మ మాట్లాడుతూ మూడేళ్లుగా తాళ్లకోడు కాలనీలో లబ్ధిదారులు లక్షల రూపాయలు అప్పులు చేసి ఇళ్ల నిర్మించుకున్నారన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించడంలో మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తాళ్లకోడులో తక్షణం మౌలిక సదుపాయాలు కల్పించాలని స్థానిక అధికారులకు కలెక్టర్ ఆదేశాలిచ్చినా చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. పది రోజులుగా వర్షాల కారణంగా కాలనీ మొత్తం మునిగిపోయిందని, తక్షణం మున్సిపల్ కమిషనర్, ఛైర్మన్‌లు పర్యటించి ముంపు నీటిని బయటికి పంపే చర్యలు తీసుకోవాలని కోరారు. కాలనీ వాసులు మాట్లాడారు. కార్యక్రమంలో బాధితులు ఇజ్జాడ.రమణ, పిసిని.సింహాచలం, పిసిని శ్రీను, ఎస్‌కె.బాజీ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న తాళ్లకోడు వాసులు

గోదావరి వరద తగ్గుముఖం

ప్రజాశక్తి - కుక్కునూరు

వారం రోజులుగా క్రమేపీ పెరుగుతూ వచ్చిన గోదావరి వరద బుధవారం తగ్గుముఖం పట్టింది. భద్రాచలంలో గోదావరి 52 అడుగులకు చేరడంతో జారీ చేసిన రెండో ప్రమాద హెచ్చరికను అధికారులు ఉపసంహరించారు. భద్రాచలంలో గోదావరి నీటిమట్టం 46 అడుగులకు తగ్గినా ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండటం, ప్రాజెక్టుల్లో సామర్థ్యానికి మించి ఉన్న నీటిని దిగువకు వదులుతుండటంతో మళ్లీ గోదావరి వరద పెరుగుతుందని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. దీంతో ముంపు మండలాల ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే వారం రోజులుగా దాచారం-కుక్కునూరు మధ్య గుండేటి వాగుపై ఉన్న కాజ్‌వే, ముత్యాలంపాడు-వింజరం మధ్య పాలవాగుపై ఉన్న కాజ్‌వే వరద ముంపునకు గురవడంతో 19 గ్రామాలకు రాకపోకలు ఇంకా పునరుద్ధరణ కాలేదు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థులు, వ్యాపారులు, రైతులు, రోగులు మండల కేంద్రానికి రావాలంటే చుట్టూ 15 కిలోమీటర్లు తిరిగి రావాల్సి వస్తుందని వాపోతున్నారు. గోదావరి వరద తగ్గుముఖం పట్టడంతో ఐదు రోజులుగా ముంపులోనే ఉన్న వేలేరు, సీతారామనగరం, వెంకటాపురం, వెంకటాపురం ఎస్‌సి కాలనీ ప్రధాన రహదారి ముంపు నుండి బయటపడటంతో రాకపోకలు యధావిధిగా సాగుతున్నాయి.

పెరిగిన వరద నీరు

పెనుమంట్ర: మండలంలోని మురుగు కాలువల్లో వరద నీరు మరింత పెరిగింది. జుత్తిగ, మల్లిపూడి, నత్తా రామేశ్వరం ప్రాంతాల్లో నాట్లు పూర్తయిన పొలాలు చెరువుల్ని తలపిస్తున్నాయి. ఈ ప్రాంతాల్లో వ్యవసాయ శాఖ అధికారిణి ఎ.ఇన్నీషేలా, సిబ్బంది బుధవారం సందర్శించి రైతులకు సూచనలు చేశారు. పలువురు రైతులు ఇంకా తమ ఖాతాల్లో దాళ్వా సీజన్ ధాన్యం అమ్మిన డబ్బులు పడలేదని ఫిర్యాదు చేయడం విశేషం.

స్కిల్ కాలేజీలో అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ

నరసాపురం: పెద్దమైనవాని లంక స్కిల్ కాలేజీ నందు అడ్మిషన్లు ప్రారంభమైయ్యాయని, ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని స్కిల్ సెంటర్ సహాయ సంచాలకులు ఎ.వసంతరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నరసాపురం మండలం పెద్దమైనవాని లంక గ్రామంలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌చే నిర్మించబడిన డిజిటల్ కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన స్కిల్ కాలేజీలో వివిధ కోర్సులకు అడ్మిషన్లు ప్రారంభించడం జరిగిందన్నారు.

'వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి'

గణపవరం: వర్షాకాలం వ్యాధులు ప్రబలే కాలమని, అంటు రోగాలు దరిచేరకుండా స్వీయలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సంతోష్ అన్నారు. బుధవారం ఆసుపత్రి పరిధిలో జరిగిన ఫీవర్ సర్వే మలేరియా తాడేపల్లిగూడెం సబ్ యూనిట్ అధికారి వై.వి.లక్ష్మణరావు కీటకజనిత ప్రదేశాలపై ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించారు.

పాలకొల్లు : పాలకొల్లు అర్బన్ హెల్త్ సెంటర్ వీవర్స్ కాలనీ నందు జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.మహేశ్వరరావు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యాధి నిరోధక టీకాలు నమోదు రిజిష్టర్, డ్యూ లిస్ట్ రిజిష్టర్లు పరిశీలించారు.

పొన్నపల్లి ఏటిగట్టు పరిశీలన

నరసాపురం: నరసాపురం పట్టణం పొన్నపల్లి ఏటిగట్టు, గంట్లమ్మ తాడి రేవు, స్మశాన వాటికను జనసేన నాయకుడు బొమ్మిడి సునీల్ నాయకర్ బుధవారం పరిశీలించారు. గోదావరి వరద ఉధృతి నేపథ్యంలో పొన్నపల్లి ప్రాంతంలో వర్షపు నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు ఇంజన్ల ద్వారా తోడే విధంగా ఎంఎల్ఎ నాయకర్ చర్యలు తీసుకున్నారని, మత్స్యకారులు ఆందోళన చెందవద్దని సునీల్ అన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తిరుమాని శేఖర్ ఉన్నారు.

బాల్యవివాహాలను అడ్డుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత

యలమంచిలి: బాల్య వివాహాలను అడ్డుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని ఐసిడిఎస్ సిడిపిఒ పి.నాగరత్నం అన్నారు. ప్రధానమంత్రి మిషన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని దొడ్డిపట్ల గ్రామంలో బాల్యవివాహాలు, పరిశుభ్రత, దాంపత్య జీవితంపై ఇబ్బందులు తదితర అంశాలపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు.

వీరవాసరం: ప్రభుత్వం మహిళలకు కలిగించిన హక్కులు, చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సిడిపిఒ పిడి బి.సుజాత రాణి అన్నారు. మిషన్‌శక్తి కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమె వీరవాసరం మండలంలో పర్యటించారు. అవగాహన కల్పించారు.

తాడేపల్లిగూడెం: పిల్లలు ఉన్న ప్రాంతాల వద్దనే అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేసేవిధంగా తాడేపల్లిగూడెం సిడిపిఒ టి.విజయలక్ష్మి పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం పట్టణం, మండలంలో బుధవారం ప్రాంతాల వారి పరిశీలించారు.

ఉండి: మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ డి.నిర్మల అన్నారు. బుధవారం ఉండి మండలం మహదేవపట్నం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పిఎం మిషన్ కార్యక్రమంలో భాగంగా డి.నిర్మల మాట్లాడుతూ కిశోర బాలికలు ఉత్తమ విద్యను అభ్యసించి అన్ని రంగాల్లోని ముందడుగు వేయాలని సూచించారు.

పెనుగొండ: మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలని అంగన్వాడీ సూపర్వైజర్ ఎ.వెంకటకుమారి అన్నారు. బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు.

ఎంపిడిఒ వెంకటరమణారావు మృతికి సంతాపం

తాడేపల్లిగూడెం: విధి నిర్వహణలో మానసిక ఒత్తిడికి గురై బలవన్మరణం పొందిన నరసాపురం ఎంపిడిఒ ఎం.వెంకట రమణారావు మృతికి సంతాపం బుధవారం తాడేపల్లిగూడెం ఎంపిడిఒ కార్యాలయం వద్ద సంస్మరణ సభ నిర్వహించారు. మండల పరిషత్ పరిపాలన అధికారి సుజాత, ఇఒపిఆర్‌డి ఎం.వెంకటేష్ పాల్గొన్నారు.

భీమవరం టౌన్: మండల పరిషత్ కార్యాలయం వద్ద నరసాపురం ఎంపిడిఒ ఎం.వెంకట రమణారావు మృతికి బుధవారం సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

పాలకొల్లు రూరల్: ఎంపిడిఒ కార్యాలయంలో నరసాపురం ఎంపిడిఒ వెంకటరమణ మృతిపై సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.

ఉండి: నరసాపురం ఎంపిడిఒ వెంకటరమణారావు మృతి చెందడం బాధాకరమని ఉండి ఎంపిడిఒ ఎస్.రవీంద్ర అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వెంకటరమణారావు మృతికి నివాళులర్పించారు.

ఉప సర్పంచి తల్లి మృతి

పెనుమంట్ర: మార్టేరు పంచాయతీ ఉప సర్పంచి కర్రి వేణుబాబు తల్లి కర్రి ఆదిలక్ష్మి(85) బుధవారం తెల్లవారు జామున మృతి చెందారు. స్థానిక 1960-80లో ఇన్సూరెన్స్ ఏజెంట్‌గా పరిసర ప్రాంతాల్లో మంచి పేరు తెచ్చుకున్న కర్రి సుబ్బిరెడ్డి సతీమణిగా ఆమె ప్రసిద్ధురాలు.

గ్రామాల్లో బ్లీచింగ్ చల్లించాలి

ఆచంట: గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా పోడూరు మండల ప్రాంతాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరిచి బ్లీచింగ్ చల్లాలని సిపిఎం మండల కార్యదర్శి పిల్లి ప్రసాద్ డిమాండ్ చేసారు. సిపిఎం ఆధ్వర్యంలో బృంద సభ్యులు గ్రామాలో పర్యటించి నీరు నిలవవున్న గ్రామాలను పరిశీలించారు.

సర్ ఆర్థర్ కాటన్ సేవలు శాశ్వతం

పెనుమంట్ర : సర్ ఆర్థర్ కాటన్ మహనీయుడు ఇరిగేషన్ శాఖలో చేసిన సేవలు శాశ్వతమని మార్టేరు ఇరిగేషన్ సెక్షన్ ఎఇ గుబ్బల జయశంకర్ అన్నారు. బుధవారం కాటన్ 125వ వర్ధంతి సందర్భంగా ఇరిగేషన్ సెక్షన్, మార్టేరు కార్యాలయం ప్రాంగణంలో ఆయన విగ్రహానికి నివాళులర్పించారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

ఆచంట: చదువులో ప్రతిభ చూపిన విద్యార్థులకు వల్లూరు గ్రామానికి చెందిన రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇందుకూరి సూర్యనారాయణ రాజు దంపతులు బుధవారం విద్యార్థులకు నగదుతో పాటు బహుమతులు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. వల్లూరు సర్పంచి నేలపూడి బేబీ రామ్మోహన్ రావు పాల్గొన్నారు

నేరాలు - ఘోరాలు

యువతి అదృశ్యం

ఉండి: ఉండి గ్రామానికి చెందిన గెద్దా నిహారిక(21) మంగళవారం బయటికి వెళ్లి రాకపోవడంతో తల్లి శాంతి ఇంటి చుట్టుపక్కల బంధువుల ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ దొరలేదు. బుధవారం ఉండి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

గృహహింస కేసు నమోదు

ఉండి: ఉండి గ్రామానికి చెందిన పులి కనకదుర్గ తన భర్త రాఘవేంద్ర, అత్త, ఆడపడుచులు అదనపు కట్నం కోసం వేధించారని కనకదుర్గ ఫిర్యాదు మేరకు ఉండి పోలీసులు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మహాదేవపట్నం గ్రామానికి చెందిన తంగేళ్ల సుశీల తన భర్త పెద్దిరాజు, అత్తమామలు వేధింపులకు గురిచేస్తున్నారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉండి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తల్లిపై కుమారుడు దాడి

ఉండి: ఉండి మండలం చిలుకూరు గ్రామానికి చెందిన ఇండిగపల్లి కిషోర్ తన తల్లి మరియమ్మను మద్యానికి డబ్బులు అడగగా డబ్బులు ఇవ్వలేదని ఆమెపై దాడి చేసి గాయపరిచాడు. మరియమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉండి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కాలువలో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

యలమంచిలి: మండలంలోని యలమంచిలి లంక గ్రామంలో మూడు రోజుల కిందట స్నానానికి నక్కల కాలువలో దిగి గల్లంతైన పీతాని ఆనంద్ రావు(43) మృతదేహం బుధవారం యలమంచిలి లంక ఏరియాలోని గోదావరిలో లభ్యమైంది. గత మూడు రోజులుగా ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టగా బుధవారం మధ్యాహ్నం ఆనంద్ రావు మృతదేహం లభ్యమైందని కాకి శివన్నారాయణ తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814



హెల్త్ భవనంలో విధులు ప్రారంభిస్తున్న సర్పంచి

వైద్య సేవలను వినియోగించుకోవాలి

గ్రామ సర్పంచి డొక్కు సోమేశ్వరరావు

కాళ్ల: పెదఅమిరం గ్రామప్రజలు వైద్య ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలని గ్రామ సర్పంచి డొక్కు సోమేశ్వరరావు పేర్కొన్నారు. పెదఅమిరం గ్రామంలో నూతనంగా నిర్మించబడిన హెల్త్ అండ్ వెల్నెస్ కేంద్రంలో ప్రజలు సౌకర్యార్థం విధులు బుధవారం ప్రారంభించారు. ఆరోగ్యం సంరక్షణ కేంద్రాలు ఎంతో తోడ్పడుతున్నాయని కాళ్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యధికారి డాక్టర్ సరాబు సునీల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.సునీత, మాజీ ఉప సర్పంచులు కోరా రామూర్తి, నడింపల్లి సుబ్బరాజు, వార్డు మెంబర్ అలుగు సెబాస్టియన్, స్థల ధాత ముదుండి లక్ష్మి నరసింహారాజు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ముఖ్యం

ఉండి: విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ముఖ్యమని పాములపర్రు మాజీ సర్పంచి నక్కా చెన్నకేశవరావు అన్నారు. మంగళవారం బ్యాంక్ ఆఫ్ బరోడా 117 వార్షికోత్సవం సందర్భంగా ఉండి మండలం పాములపర్రు మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు క్రీడా సామాగ్రిని బ్యాంక్ మేనేజర్ జగదీష్ అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'పర్యావరణాన్ని కాపాడాలి'

భీమవరం : పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత సమాజంలో మనందరిపై ఉందని డిఎన్ఆర్ కళాశాల అసిస్టెంట్ సెక్రటరీ కొత్తపల్లి శివరామరాజు అన్నారు. డిఎన్ఆర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం తైవాన్ జామ మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిఎన్ఆర్ వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి పి.సీతారామరా పాల్గొన్నారు.

పాలకొల్లు : వాకర్స్ క్లబ్, పాలకొల్లు తరపున అధ్యక్షుడు తటవర్తి సుధాకర్ బుధవారం ఇద్దరు పేద రోగులకు రూ.20 వేల విలువైన మందులను అందించారు. పాలకొల్లు పట్టణం యడ్ల బజార్ దగ్గర నివాసం ఉంటున్న బింగుమళ్ల నాగేశ్వరరావు కిడ్నీ వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చేయించుకుంటున్నాడు. అతనికి రూ.15 వేల విలువైన మందులను అందించారు.

నారుమళ్ల పరిశీలన

మొగల్తూరు: మండలంలోని గ్రామాలలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఈద అనిల్ కుమారి బుధవారం పర్యటించారు. ఇటీవల కురిసిన అధిక వర్షాల ప్రభావంతో ముంపుబారిన పడిన వరిచేలు, నారుమళ్లను పరిశీలించారు. రైతులకు సస్యరక్షణ చర్యలను వివరించారు. ఆమె వెంట వ్యవసాయ శాఖ మండల అధికారి అబ్దుల్ రహీమ్ ఉన్నారు.

ఉండి: మండలంలోని పాందువ్వ గ్రామంలోని పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి బి.సంధ్య ఆధ్వర్యంలో ఆకివీడు వ్యవసాయ సహాయ సంచాలకులు కెఎస్ఎస్ శ్రీనివాస్ బుధవారం పరిశీలించారు. రెండో పంటగా తక్కువ కాల పరిమితి కలిగిన రకాలను ఎంచుకోవాలని సూచించారు.

విద్యుత్ శాఖ మంత్రిని కలిసిన ఎంఎల్ఎ నాయకర్

నరసాపురం: విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను బుధవారం అమరావతిలో నరసాపురం ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు.

కుష్టు రోగులకు దుస్తులు అందజేత

గణపవరం: మండలంలోని కాశిపాడులో బుధవారం కుష్టువ్యాధిగ్రస్తులకు నూతన దుస్తులు అందజేశారు. స్థానిక పెద్దలు పెనుమత్స సుబ్బరాజు ఆధ్వర్యాన రోగులకు బట్టలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిప్పర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సంతోష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కుష్టువ్యాధి గ్రామాల్లో ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపిఎచ్‌స్ ఇఒ వెంటేశ్వర్లు, వేగేశ్నగాంధీరాజు పాల్గొన్నారు.

ఆకాశంలో అరుదైన ఖగోళ అద్భుత ఘటన

ఉండి: ఆకాశంలో ఒక అద్భుత ఆవిష్కరణ నేడు జరుగుతుందని జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకుడు గాదిరాజు రంగరాజు తెలిపారు. ప్రతి 18 సంవత్సరాలకు ఒకసారి జరిగే అరుదైన సంఘటన ఇది అన్నారు. చంద్రుడు శని గ్రహాల మధ్య దాగి ఉన్న నృత్యాన్ని గమనించవచ్చునన్నారు. శని చంద్రుని వెనక దాగి ఉంటుందని తెలిపారు. శని వలయాలు చంద్రుని వైపు నుంచి కనిపిస్తాయి. ఈనెల 24వ తేదీ అర్ధరాత్రి ఒంటిగంట ముప్పై నిమిషాల నుంచి 2 గంటల 25 నిమిషాల వరకూ ఈ అద్భుతమైన దృశ్యం చూడవచ్చునని తెలిపారు.

కాలువలో పూడికతీత పనులు

కాళ్ల: కెలంక ఛానల్‌లో పంటనీరు వెళ్లే కాళ్ల మురుగుకాలువలో పూడికతీత పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయని జనసేన నాయకులు అరేటి దిలీప్ కుమార్, గనిశెట్టి సత్యనారాయణలు బుధవారం తెలిపారు. మురుగు కాలువ అభివృద్ధి పనులు ఉండి ఎంఎల్ఎ కనుమూరు రఘురామకృష్ణంరాజు సహకారంతో జరుగుతున్నాయన్నారు. గత కొంత కాలంగా కురుస్తున్న అకాల వర్షాల వల్ల డ్రెయిన్‌లో కిక్కిస పెరిగి కాలువ పూడుకు పోయిందన్నారు. ఎంఎల్ఎను కాలువ తవ్వించి సమస్య పరిష్కరించాలని కోరామన్నారు.

నేడు బండి ముత్యాలమ్మ ఆలయ హుండీ లెక్కింపు

మొగల్తూరు: మండలంలోని ముత్యాలపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న బండి ముత్యాలమ్మ అమ్మవారి హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించనున్నామని ఆలయ కార్యనిర్వహణ అధికారి దెందుకూరి రామకృష్ణంరాజు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్నవారు ఉదయం 8 గంటలకు ఆలయ ప్రాంగణలో హాజరుకావాలని ఆయన సూచించారు.

వైఎన్ కళాశాల డీన్ రామకృష్ణకు అదనపు బాధ్యతలు

నరసాపురం: వైఎన్ కళాశాల అకాడమిక్ అఫైర్స్ డీన్ డాక్టర్ గంధం రామకృష్ణకి అదనపు బాధ్యతగా ఇంటర్నల్ క్వాలిటీ అశ్యూరెన్స్ సెల్ కోఆర్డినేటర్‌గా నియమిస్తూ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ రావు ఉత్తర్వులను జారీచేశారు. వివిధ సెంటర్స్ కోఆర్డినేటర్స్ పాల్గొని డాక్టర్ గంధం అభినందించారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ఉండి: అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు కార్యాచరణ సమితి అధ్యక్షులు, పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ పాతపాటి మురళీ రామరాజు డిమాండ్ చేశారు. రైతు కార్యాచరణ సమితి సభ్యుల బృందం ఉండి నియోజకవర్గ పరిధిలోని యనమదుర్రు డ్రెయిన్, ఉండి పంట కాలువ పరిధిలో వరద వల్ల ముంపుకు గురైన ప్రాంతాలను బుధవారం పరిశీలించారు.

ప్రతి విద్యార్థికీ అర్థమయ్యేలా విద్యాబోధన ఉండాలి

భీమవరం టౌన్: ప్రతి విద్యార్థికి అర్థమయ్యేలా చక్కటి విద్య బోధన చేయడంలోనే ఉపాధ్యాయులకు గుర్తింపు వస్తుందని భీమవరం డివిజన్ విద్యాశాఖ ప్రత్యేక అధికారి ఎన్.శ్రీనివాసరావు అన్నారు. ఈనెల 18 నుంచి ఈచ్ టూల్ అబ్జర్వేషన్ ట్రైనింగ్ అనే అంశంపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

పాలకొల్లు : పాలకొల్లులోని బిఆర్ఎంవి మున్సిపల్ హైస్కూల్లో జరుగుతున్న టీచ్ టూల్ ట్రైనింగ్‌ను కాకినాడ రీజనల్ జాయింట్ డైరెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి జి నాగమణి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. సంతృప్తి చెందారు.

ఆచంట: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు నాణ్యమైన భోజన సౌకర్యం అందించి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని జెడ్‌పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు అన్నారు.

వ్యక్తిగత సమాచారం ఎవరితోనూ పంచుకోవద్దు

డిఎస్‌పి నారాయణస్వామి రెడ్డి

భీమవరం టౌన్: వ్యక్తిగత సమాచారాలను ఎవరితో పంచుకోవద్దని, ఎవరైనా వేధింపులకు గురిచేస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని డిఎస్‌పి నారాయణస్వామి రెడ్డి అన్నారు. బుధవారం సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని కెజిఆర్ఎల్ డిగ్రీ కళాశాలలో శ్రీవిజ్ఞానవేదిక, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఒటిపి నెంబర్లు, బ్యాంక్ అకౌంట్ వివరాలను అపరిచితులకు ఇవ్వవద్దని, సెల్ ఫోన్‌లో వచ్చే అనవసరమైన లింక్స్‌ను ఓపెన్ చేయడంతోనే ఇటువంటి ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్‌లైన్ వేధింపులకు గురి చేస్తుంటే పోలీసులకు ఫిర్యాదు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. టూ టౌన్ సిఐ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ మోసపూరిత రుణ యాప్‌ల నుంచి సురక్షింతంగా ఉండాలన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఒక ప్రాంతం ఒక దేశం కాదని, ప్రపంచవ్యాప్తంగా ఈ మోసాలు జరుగుతున్నాయని, మోసపోయిన వారు 1930 నెంబర్‌కు కాల్ చేయాలని, దీనిని చేధించాలంటే ప్రజలంతా పోలీసులకు సహకరించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు అవగాహనా పోటీలను నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఐ.శ్రీరామచంద్ర మూర్తి, ఫార్మసీ కళాశాల డైరెక్టర్ పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే మానవత్వం

ముంపు బాధితులకు ఆహార పొట్లాలు అందజేత

భీమవరం టౌన్: ఆపదలో ఉన్నవారిని, విపత్తు పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతున్నవారిని ఆదుకోవడం మానవత్వం అని జనసేన పట్టణ అధ్యక్షులు చెన్నమల చంద్రశేఖర్, బండి రమేష్ కుమార్, పొత్తూరి బాపిరాజు అన్నారు. భీమవరం 2వ వార్డులోని మెంటే వారి తోటలోని 350 మంది ముంపు బాధితులకు శ్రీవిజ్ఞానవేదిక, కూటమి ఆధ్వర్యంలో ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు కుమారుడు ప్రశాంత్ సౌజన్యంతో బుధవారం ఆహార పొట్లాలు, పొత్తూరి బాపిరాజు సౌజన్యంతో 200 కంచాలు, గ్లాస్‌లను అందించారు. వారు మాట్లాడుతూ గత 4 రోజులుగా ముంపు బాధితులకు దాతలందిస్తున్న సహకారం అద్వితీయమని, మానవత్వంతో ముందుకు వస్తున్న దాతలను వారు అభినందించారు. ఈ ప్రాంతాన్ని ఎంఎల్ఎ అంజిబాబు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నారని, అసెంబ్లీలో కూడా ఈ విషయంపై మాట్లాడారని, నిరంతరం తామంతా కృషి చేస్తామని అన్నారు.

ముంపునకు సామూహిక నారుమడి పరిష్కారం

శాస్త్రవేత్తల బృందం పర్యటన అనంతరం వెల్లడి

పెనుమంట్ర: ఈనెల 18 నుంచి కురిసిన ఎడతెరిపి లేని వర్షాలకు, ఎగువ నుంచి వస్తున్న భారీ వరద వల్ల గోదావరి మండలంలో 40,031 హెక్టార్ల ప్రధాన పొలం, 1595 హెక్టార్ల నారుమడి ముంపుకు గురైనట్టు ప్రాథమిక సమాచారమని ఆచార్య ఎన్‌జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ పరిశోధనా సంచాలకులు డాక్టర్ పివి.సత్యనారాయణ, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్, డాక్టర్ టి.శ్రీనివాస్, మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు, ఏరువాక కేంద్రాలు, కెవికె శాస్త్రవేత్తలు, జిల్లా వ్యవసాయ అధికారులతో కూడిన బృందం గత రెండు రోజులు ముంపు ప్రాంతాల్లో పర్యటించి రైతులకు తదుపరి కార్యాచరణ గురించి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా విస్తీర్ణంలో ప్రధాన పొలం 10 - 40 రోజుల వయసుకలిగి, సుమారు 5 - 6 రోజుల పాటు ముంపుకు గురైనట్లు గుర్తించామని తెలిపారు. గోదావరి మండలానికి అనువైన స్వల్పకాలిక రకాలైన ఎంటియు 1010, ఎంటియు 1156, ఎంటియు 1153, ఎంటియు 1293 లేదా పిఆర్ 126 లాంటి రకాలను గ్రామంలో నీళ్లు లాగేసిన మెరక మళ్లను గుర్తించి, ఆ మళ్లలో దెబ్బతిన్న ప్రాంతానికి సరిపడా సామూహిక నారుమడి వేసుకుంటే, నీరు ఇంకా లాగని పొలాలకు కూడా ఉపయోగ పడుతుందని బృందం సూచించింది.

ఆక్రమణల తొలగింపునకు సహకరిస్తాం

ప్రజాశక్తి - వీరవాసరం: నవుడూరు సెంటర్‌లో ఆర్ అండ్ బి స్థలాన్ని ఆక్రమించుకున్న ఆక్రమణదారులు వాటి తొలగింపునకు సహకరించాలని అధికారులను కోరారు. దీనికి అన్ని విధాలుగా సహకరిస్తామని చిరువ్యాపారులు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఆక్రమణల తొలగింపు విషయమై కొంత మంది వ్యాపారులతో ఆర్ అండ్ బి, పంచాయితీరాజ్, టిడిపి ప్రజాప్రతినిధుల సమక్షంలో మండల పరిషత్ కార్యలయం ఎంపిపి వీరవల్లి దుర్గాభవాణి ఛాంబర్‌లో బుధవారం చర్చించారు. ఆక్రమణల తొలగింపుకు చిరువ్యాపారులు ముందుకొచ్చారు. దీంతో చిరువ్యాపారుల జీవనోపాధికి ఇబ్బంది కలగకుండా భవిష్యత్‌లో వారిక శాశ్వత ప్రాతిపదికన ప్రత్నామ్నాయ ఏర్పాట్లు కలిగిస్తామన్న భీమవరం ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు) ఇచ్చిన భరోసాను టిడిపి ప్రజాప్రతినిధుల ద్వారా వారికి లభించింది. గత కొన్ని సంవత్సరాలుగా నవుడూరు సెంటర్ ఆర్ అండ్ బి స్థలాన్ని కొంత మంది వ్యాపారులు ఆక్రమించుకుని వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారు. దీంతో ఆక్రమణల వ్యవహారంపై కోర్టులో వివాదంగా నడిచింది. దీంతో ఆక్రమణలు తొలగించాలంటూ ఆర్ అండ్ బి అధికారులుకు కోర్టు ఆదేశాలివ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆక్రమణల తొలగిస్తామని చిరు వ్యాపారులు తెలిపారు.

ప్రకటన

పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం, ఎ.పి.హెచ్.బి. కాలనీ, సోమ ఎన్‌క్లేవ్, హిమగిరి స్కూల్ ఎదురు వీధి, డోర్ నెం. 1-175/1లో నివాసం ఉంటున్న **కడజారపు సుమ, W/o. నిమ్మగడ్డ సాయి రవి** అనే నేను భవిష్యత్ ప్రయోజనాల కోసం నా పేరును **కడజారపు సుమ** (పాత పేరు) నుండి **నిమ్మగడ్డ సుమ** గా మార్చుకోవడం జరిగినది. కావున దీనిని పత్రికా ముఖంగా తెలియజేయడమైనది.

ఇట్లు
నిమ్మగడ్డ సుమ
డోర్ నెం. 1-745/1, సోమ ఎన్‌క్లేవ్
ఎ.పి.హెచ్.బి. కాలనీ, తాడేపల్లిగూడెం

NOTICE
IN THE COURT OF THE PRL. DIST. JUDGE: GUNTUR
T.O.P.No: 1463 / 2022
Between:
Smt.Pachava Subba Rathnam and Others. ....Petitioners
And
M/s.Santhi Housing Plots Owners Welfare Association, Rep.by its Secretary Smt. R. Suhasini & Others. .... Respondent's
To,
R-38: Eemani Kalyani, W/o. Eemani Sai Ram, R/o.D.No.2-190/2, Rayannapalem (Po), Kondalaraopalem, Pedavegi (Md), West Godavari Dist.
పైనెంబరు పిటీషన్‌లో రెస్పాండెంట్‌కి నోటీసు నిమిత్తం పేపరు పబ్లికేషన్‌ద్వారా తెలియజేయమని కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పైన ఉదహరించిన రెస్పాండెంట్ **ది.14-08-2024**న **ఉ.గం.10-30ని.**లకు పైకోర్టువారిఎదుట హాజరై తమకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
గాదంశెట్టి రామకృష్ణ
పిటీషనర్‌ల తరపు న్యాయవాది, మంగళగిరి, గుంటూరు. సెల్: 9848504078

దస్తావేజులు పోయినవి

మా క్లయింట్ అయిన కోసూరి ఆనంద్ ఫణికిరణ్ గారు, S/o.భావనారాయణ, ఎస్.వి.ఎస్ హాస్పిటల్ వెనుక, అగ్రహారం, ఏలూరు, ఏలూరు జిల్లా అను వారు నాకు ఇచ్చిన సంజాయిషి ప్రకారం ఏలూరు ఎస్.ఆర్.ఓకు చెందిన ఒరిజినల్ క్రయ దస్తావేజు **నెం.3152/1979**, ఒరిజినల్ వీలునామా **నెం.205/1991**లు ఏలూరులోని అగ్రహారంలోని మా ఇంటి వద్ద నుండి ది.**17-7-2024** తేదీనాడు ఏలూరు వన్‌టౌన్ లోని పెద్ద పోస్టాఫీస్ దగ్గరలోని జిరాక్స్ షాపుకు వెళ్తుండగా మార్గమధ్యంలో పడిపోయాయి. సదరు ఒరిజినల క్రయ దస్తావేజు, ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.
పి.డి.ప్రసాద్, అడ్వకేట్, నెహ్రూకాలనీ, సత్రంపాడు, ఏలూరు-534006.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. 250/2022, I.A. 251/2022
I.A. 252/2022 in A.S. 108/2019
Between:
1) Doddi Somaraju (died)
2) Doddi Varalakshmi
...Appellants
AND
Gadde Venkateswara Rao and Others
...Respondents
R-7: Goru Venu, S/o. Veerraju, D.No. 1-4-19, Ashramam Road, Suryanarayanapuram, Bhimavaram, W.G.District. ***...7th Respondent***
పై నెంబరు పిటిషన్‌లో 7వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు వారు ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు ఆర్డరు వేసియున్నారు. కావున I.A. 250/2022, I.A,. 251/2022, I.A. 252/2022 in A.S. 108/2019 అనగా మూడు పిటీషన్లలో **ది. 02-8-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **బి.శ్రీనివాస్**
24-7-2024 అడ్వకేట్, రాజమండ్రి

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 217/2022
బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**
అండ్
తోలేటి రంగనాథం అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**
సమన్స్ టు:
D-1: తోలేటి రంగనాథం, S/o. నర్శింహమూర్తి, డోర్ నెం. 2-29, అడవిపాలెం - 534268, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: పజ్జూరి వీరమణి, W/o. శ్రీనివాసరావు, డోర్ నెం. 25-4-12, బంగారువారి చెరువు గట్టు, పాలకొల్లు - 534260, ప॥గో॥జిల్లా.
మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 29-7-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.
మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:24-07-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 231/2022
బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**
అండ్
పజ్జూరి గోపాలకృష్ణ అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**
సమన్స్ టు:
D-1: పజ్జూరి గోపాలకృష్ణ, S/o. లక్ష్మణరావు, డోర్ నెం. 3-65, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం - 534268, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: కట్టా మురళి, S/o. వెంకటేశ్వరరావు, డోర్ నెం. 5-104, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం - 534268, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 29-7-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.
మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:24-07-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 243/2022
బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**
అండ్
తొంటా పద్మజ అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**
సమన్స్ టు:
D-1: తొంటా పద్మజ, W/o. నాగరాజు, డోర్ నెం. 4-105, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం - 534268, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల అశ్వనికుమార్, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం - 534268, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 29-7-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.
మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:24-07-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 129/2020
బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**
అండ్
వేముల స్వాతి అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**
సమన్స్ టు:
D-1: వేముల స్వాతి, D/o. రాజేశ్వరరావు, డోర్ నెం. 4-85, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం - 534268, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల రాజేశ్వరరావు, S/o. వెంకటరత్నం, డోర్ నెం. 4-85, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం - 534268, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 29-7-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.
మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:24-07-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 130/2020
బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**
అండ్
వేముల సత్యవతి అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**
సమన్స్ టు:
D-1: వేముల సత్యవతి, W/o. ప్రసాదు, డోర్ నెం. 5-114, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం - 534268, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల ప్రసాదు, S/o. వెంకటరత్నం, డోర్ నెం. 5-114, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం - 534268, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 29-7-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.
మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:24-07-2024 ఫోన్: 08814-274628

MUNICIPAL CORPORATION, ELURU
e-PROCUREMENT TENDER NOTICE No: 35-43/General/2024-25, Dated. 24-07-2024
The Commissioner, Municipal Corporation, Eluru invites tenders from interested, eligible bidders for **"Maintenance, Repairs of Street Lights, Maintenance, Repairs & Replacement of Damaged items for deep bore wells, Maintenance, Repairs & Rewindings of electrical motors, Pumps sets, Supply & Fixing of furniture, Providing Avenue Plantation & Tree Guards, Providing Painting & Electrification arrangement to Anna Canteens and Providing CC Drain at slaughter house in Municipal Corporation, Eluru"** Total No. of works is **9** with an amount of Rs. **172.59** Lakhs.
Tender schedules are available on e-procurement market place from 25-07-2024. Last date of receipt of tenders is 29-07-2024. Further details can be seen at e-procurement market place at **www.apeprocurement.gov.in** or contact Commissioner, Municipal Corporation, Eluru, Eluru District (Phone/ Fax: 08812-245990).
Sd/- **COMMISSIONER**
MUNICIPAL CORPORATION, ELURU